# హోళీ వేడుకల్లో కాంగ్రెస్ నేతల సందడి..

**శామ్, మార్చి07(కెరటం ప్రతినిధి)**

సీనియర్ కాంగ్రెస్ నాయకులు రాయల శాంతయ్య ఆధ్వర్యంలో హెూలీ శుభాకాంక్షలు తెలిపి సంబరాలు చేసుకున్న కొత్తగూడెం నియోజకవర్గ సోషల్ మీడియా కోఆర్డినేటర్ ఏలూరి రాజేష్ కుమార్, లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, పట్టణ ఎస్టీ సెల్ పట్టణ నాయకులు భూక్యా శ్రీనివాస్, కాంగ్రెస్ నాయకులు తేలికపల్లి రమణ మూర్తి, మొద్దు శ్రీనివాస్, పవన్ తదితరులు పాల్గొన్నారు.

హెూలీ సందర్భంగా లయన్స్ క్లబ్ ఉమ్మడి ఖమ్మం జిల్లా, నల్గొండ గవర్నర్ లయన్ సి. హెచ్ వి శివప్రసాద్, కొత్తగూడెం పట్టణ అధ్యక్షులు బొమ్మిడి మల్లికార్జున్, చుంచుపల్లి మండల అధ్యక్షులు అంతోటి పాల్, ప్రముఖ కాంట్రాక్టర్ కృష్ణ



కోటేశ్వరరావు, పాన్ మహల్ ప్రొప్రటర్ మతీన్, చుంచుపల్లి మండల యూత్ నాయకులు శనగ లక్ష్మణ్‌తో హెూలీ సంబరాలు జరుపుకోవడం జరిగింది. ఇట్టి కార్యక్రమములో లక్ష్మీదేవిపల్లి మండల యస్సీ సెల్ అధ్యక్షులు కొప్పుల రమేష్, సోషల్ మీడియా కో ఆర్డినేటర్ ఏలూరి రాజేష్, భూక్యా శ్రీనివాస్, పవన్, మొద్దు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.





# హెూలీ వేడుకలలో పాల్గొన్న విప్ రేగా

**శామ్, మార్చి07(కెరటం ప్రతినిధి)**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా మణుగూరు మండలంలోని ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయం నందు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్, పినపాక శాసనసభ్యులు, భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బీఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు రేగా కాంతారావు బీఆర్ఎస్ పార్టీ ప్రజా ప్రతినిధులు, పార్టీ నాయకులు, యువజనవిభాగం నాయకులు, పలువురు ఉద్యోగ సంఘాల ప్రతినిధులతో హెూలీ వేడుకలలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విప్ రేగా కాంతారావు మాట్లాడుతూ.. హెూలీ పండుగలు మన సాంస్కృతిని చాటి చెప్తాయన్నారు. చిన్న పెద్ద తేడా లేకుండా అన్ని వయసులో వారు ఎంతో సంతోషంగా హెూలీ జరుపుకోవడం ఆనాదిగా వస్తుందన్నారు, తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత అన్ని పండుగలను ప్రజలు ప్రభుత్వం ఆధ్వర్యంలో ఎంతో ఘనంగా జరుపుకుంటున్నారని తెలిపారు,



మన సాంస్కృతి సాంప్రదాయాలను పండగలు చాటి చెబుతాయని పేర్కొన్నారు, భారతదేశంలో మనం జరుపుకునే పండుగలు ఎంతో గొప్పవి ప్రతి పండుగకు ఒక ప్రత్యేక విశిష్టత ఉందన్నారు, హెూలీ వేడుకలను ప్రతి సంవత్సరం దేశం మొత్తం ఎంతో ఘనంగా జరుపుకుంటారని తెలిపారు. ప్రతి తల్లిదండ్రులు తమ పిల్లలకు తమ ఆచార





సంప్రదాయాల గురించి చెప్పాల్సిన అవసరం ఉందని అన్నారు. తెలంగాణ రాష్ట్ర మరియు, జిల్లా, పినపాక నియోజకవర్గ ప్రజలకు హెూలీ శుభాకాంక్షలు తెలియజేశారు.



# కుల,మతాలకు అతీతంగా హోళీ

## బహుజన సమాజ్ పార్టీ రాష్ట్ర కార్యదర్శి యెర్రా కామేష్

**శామ్, మార్చి07(కెరటం ప్రతినిధి)**

కుల మతాలకు అతీతంగా అందరూ కలిసి మెలిసి హెూలీ పండుగ జరుపుకోవడం ఆనందదాయకమని బీఎస్పీ రాష్ట్ర కార్యదర్శి యెర్రా కామేష్ అన్నారు. హెూలీ పండుగను పురస్కరించుకుని మంగళవారం ఆయన హెూలీ వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ హెూలీ పండుగ సత్య యుగం నుంచి జరుపుకుంటున్నట్లు హిందూ పురాణాలు తెలుపుతున్నాయని తెలిపారు. హెూలీ అంటే అగ్ని లేదా అగ్నితో పునీతమైనది అని అర్థం ఉంటుందని అన్నారు. హెూలీని 'హెూళికా పుర్ణిమ'గా కూడా వ్యవహరిస్తారని తెలిపారు. ఏటా ఫాల్గుణ మాసంలో పౌర్ణమి రోజున వచ్చే ఈ పండుగను హెూలీ,కాముని పున్నమి,డోలికోత్సవం అని కూడా అంటారు వివరించారు. చిన్నా,పెద్దా తేడా లేకుండా ఆడుతూ, పాడుతూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవడం అభినందనీయమన్నారు. ఈ కార్యక్రమంలో సాయి,బంటు నరేందర్,చెనిగారపు నిరంజన్ కుమార్,సందీప్,భవాని ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.





# హెూలీ వేడుకల్లో టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు

**శామ్, మార్చి07(కెరటం ప్రతినిధి)**

టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు గ్రామ పెద్దలు, స్థానికులతో కలసి హెూలీ వేడుకలు జరుపుకున్నారు. ముందుగా సుజాతనగర్ లోని శ్రీదేవి,భూదేవి సమేత శ్రీ శ్రీ శ్రీ చెన్నకేశవస్వామి దేవాలయమును మామిడి తోరణాలతో అలంకరణ చేసిన అనంతరం గ్రామ పెద్దలతో కలిసి సంప్రదాయ రంగులతో హెూలీ వేడుక జరుపుకున్నారు. హెూలీ పండుగ సందర్బంగా పలువురు నాగా సీతారాములు గృహంలో ఆయనను కలిసి హెూలీ శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్బంగా టీపీసీసీ సభ్యులు నాగా సీతారాములు మాట్లాడుతు అందరికీ హెూలీ పండుగ శుభాకాంక్షలు తెలిపి హెూలీ పండుగ ప్రజల కుటుంబాల్లో ఆనందాలు నింపాలని ఆకాంక్షించారు.

